వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 11 సెప్టెంబర్ 2023

## మాజీ ఎమ్మెల్యే వరద ఆధ్వర్యంలో టిడిపి నాయకుల నిరసన


**ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని నంద్యాలలో రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి తీసుకెళ్లడం పై మాజీ శాసన సభ్యులు నంద్యాల వరదరాజు రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నిరసనకు దిగారు. ఆదివారం స్థానిక శివాలయం సెంటర్లో రిలే నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాలరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్రమంగా కేసులు పెట్టించి ఆనందం పొందుతున్నాడని, ఈ కేసు నిలవదని చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం బయటికి వస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురాం రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, ఘంటసాల వెంకటేశ్వర్లు, ఎర్రన్న, బాదువోయిన సుబ్బారావు టిడిపి నాయకులు వంగల నారాయణరెడ్డి, బొర్ర రామాంజనేయులు, ధనిరెడ్డి రామచంద్రారెడ్డి,లక్ష్మిపేట గురివిరెడ్డి, మదర్ సాహెబ్,పాలగిరి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ ఏటీఎంలో నెమలి

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల కేంద్రం నడిబొడ్డున ఉన్న ఇండియన్ బ్యాంక్ ఏటీఎం గదిలోకి ఓ నెమలి వెళ్లి హల్‌చల్ చేసింది. గత కొన్ని రోజులుగా నెమలి అడవి నుంచి తంబళ్లపల్లెకు చేరి ఇక్కడే సంచరిస్తూ కాలం గడిపేస్తోంది. ఈ నెమలి పెంపు కోళ్లతో కలియ తిరుగుతూ స్థానిక ప్రజలను కనువిందు చేస్తోంది. ప్రజలు సైతం ఈ నెమలిని ఆప్యాయంగా చూసుకుంటూ దానికి తిండి గింజలు వేస్తూ సంరక్షించడం విశేషం.

## చంద్రబాబునాయుడు అరెస్టు అప్రజాస్వామికం

### టిడిపి అధ్యక్షులు విజయకుమార్ గౌడు



**రామసముద్రం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం అంటూ మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్ గౌడు తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆదివారం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న దాష్టికాన్ని ప్రజలు విపక్ష నాయకులు అందరూ గమనిస్తున్నారన్నారు. రెండు రోజుల క్రితం ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు నన్ను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని అన్నారంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతోందన్నారు. 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ప్రతిపక్ష పార్టీ అధ్యక్షులు అయిన చంద్రబాబును సరైన ఎఫ్ఐఆర్ లేకుండా స్కాం జరిగింది అంటూ అర్థరాత్రి అరెస్టు చేయడం అక్రమం అన్నారు. అల్లరు జరుగుతాయని నెపంతో మండల నాయకులను ముందస్తు హౌస్ అరెస్టులుచేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బందించడం సమంజసంగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేష్, చెంగారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొండూరు నారాయణరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వేణుగోపాల్, క్రిష్ణప్ప, గోపాలక్రిష్ణ, మాజీ సర్పంచ్ క్రిష్ణంరాఉ, బోయరమణప్ప, జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు అల్తాఫ్, శివ, కిట్టా, సలీం, చంద్రప్ప, అశోక్, జావిద్ పాల్గొన్నారు.

### చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన,

## ఎన్టీఆర్ సర్కిల్‌లో రిలే నిరాహారదీక్ష



**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా ఆదివారం టీడీపీ ఆధ్వర్యంలో కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో టీడీపీ నాయకులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి నాయకులను కలిసి పలకరించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ చంద్రబాబునాయుని అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా లోకేష్‌ను కూడా అరెస్టు చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. ఎన్నిన్నాగాలు చేసినా టీడీపీ కుటుంబ సభ్యులను, నాయకులను ఏమీ చేసుకోలేరని హెచ్చరించారు. 73 ఏళ్ల చంనరదబాబును 24 గంటల నుంచి పోలీసు స్టేషన్‌లో పెట్టి ఈఈవ్రంగా వేధిస్తూ అవమానాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ విదేశాల్లో అత్యంత ప్రజాధరణ పొందిన వ్యక్తి చంద్ర బాబు నాయుడన్నారు. చంద్రబాబు నాయుడుకు అండగా నిరాహారదీక్ష చేస్తూ అండగా ఉంటామని త్వరలో కడిగిన ముత్యంలా చంద్రబాబునాయుడు బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, యాటగిరి రాంప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరిపై జనసేన పార్టీ నిరసన

### రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

**మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**



వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి నిరసన చేశారు. పట్టణంలోని కాలనీగేటులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిన ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరును ఎఫ్ఐఆర్‌లో లేకుండా రాజకీయ కుట్రతో కక్షసాధింపుతో అరెస్టు చేశారని రౌడీయిజం రాజ్యాంగాన్ని ఏలుతోందన్నారు. వన్‌టౌన్‌లో టిడిపి నాయకులు కార్యకర్తలకి సంఘీభావం తెలియజేశామన్నారు. విపక్షాల మీద బిజెపి, సిపిఐ, సిపిఎం నాయకులను, కార్యకర్త లను అక్రమంగా అరెసుట చేయాలని చూస్తున్న వైసిపికి జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జంగాల శివరామ్, రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్‌బాబు, ఐటి విభాగ నాయకులు జగదీష్, గండికోట లోకేష్, జంగాల గౌతం, రెడ్డెమ్మ, కుమార్, నాగవేణి, లవన్న, నవాజ్, సత్య, దినకర్, సాధిక్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుకు నిరసనగా నిరాహారదీక్ష

**జమ్మలమడుగు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



తెదేపా అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడానికి నిరసనగా జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జమ్మలమడుగు పాతబస్టాండు ఆవరణలో సామూహిక నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలలా జగన్ పరిపాలన ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మాట్లా డుతూ జగన్‌మోహన్‌రెడ్డి కేవలం పగ, ప్రతీకారాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. ప్రజలకు మేలు చేసే ఉద్దేశం లేదని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి మాట్లాడుతూ అధికార దాహంతో అధికారంలోకి వచ్చి అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాలను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సాయంత్రం దీక్షను విరమించారు. మాజీ ఎమ్మెల్సీ శివ నాథరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, సీనియర్ నాయకులు ద్వారకచర్ల కాటిరెడ్డి, దేవగుడి యూత్ నాగ్వేరరెడ్డి, ఎస్టీ నాయకులు హనుమంత్ నాయక్, దువ్వూరు మురళీ, తులసిరెడ్డి, భూసిరెడ్డి, కొండయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు, క్లస్టరు యూనిట్, మండల, గ్రామ వార్డు కార్యవర్గ సభ్యులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు. సామూహిక నిరాహారదీక్షలకు సీపీఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.

## భర్తను కడతేర్చిన భార్య

### మా నాన్నా కావాలంటూ రోదిస్తున్న పిల్లలు





**రాయచోటి, సెప్టెంబర్10,ప్రభాత వార్త:**

ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చిన సంఘటన ఆదివారం రాయచోటి పట్టణం ప్రకాష్ నగర్ పాపిరెడ్డి కోళ్ళఫారం దగ్గర చోటు చేసుకుంది. వీరబల్లి మండ లం టౌన్ విఆర్ఓగా పని చేస్తున్న ఆంజనేయులు నాయుడు భార్య బిడ్డలతో కలసి రాయచోటి ప్రకాష్ నగర్ పారిరెడ్డి కోళ్ళఫారం దగ్గర అద్దె ఇంటిలో నివాసం ఉన్నారు. ఆయన భార్య నందిని రాయచోటి మండలం వల్లూరు వాండ్లపల్లెకు చెందిన చిన్నపరెడ్డితో వివాహేతర సంబంధం ఏర్పరచుకోవడంతో భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు చోటు చేసుకున్నాయి. ఎలాగైనా భర్తను అడ్డు కొలగించుకోవాలని నిర్ణయించుకున్న నందిత తన ఆలోచన చిన్నపరెడ్డికి చెప్పింది. శనివారం అర్ధరాత్రి చిన్నపరెడ్డి తన స్నేహితునితో కలిసి నందిత ఇంటికి వెళ్లి బెడ్‌రూమ్‌లో నిద్రిస్తున్న ఆంజనేయులు నాయుడును హత్య చేశారు. బాత్రూంలో పడి గుండెపోటుకు గురై ఆంజనేయులు మృతి చెందినట్లు బందువులకు పోన్ ద్వారా తెలియజేసింది. అనుమానం వచ్చిన బంధువులు విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. రాయచోటి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, తన బృందంతో అంజనే యులు నాయుడు భార్య, పిల్లలను పోలీసు స్టైషన్‌కు పిలిపించి తమ దైన శైలిలో విచారణ చేయగా నందిని హత్య చేసినట్లు ఒప్పుకుంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. తండ్రి చనిపోవడం, తల్లి జైలు కు వెళ్ళడంతో పిల్లలిద్దరూ అనాధలు గా మిగిలారు. వారు నాన్న కావాలి అని ఏడుస్తుండడం పలువురిని కలచివేసింది. పోలీసులు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### చంద్రబాబు అరెస్టుకు నిరసనగా

## కాగడాలతో నిరసన



**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు సిబిఐ కోర్టులో 14 రోజుల రిమాండ్ విధించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు టిడిపి కార్యాలయం నుండి రాజు సర్కిల్ మీదుగా శివాలయం సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి కాగడాలు చేతపూని సీఎం జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. అడుగడుగునా వైసిపి సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పుట్టపర్తి సర్కిల్ వద్ద ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు బైటాయించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేయగా కొద్దిపాటి ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది కాసేపటికి వివాదం సద్దుమనడంతో తిరిగి ప్రవీణ్ కుమార్ రెడ్డి బైఠాయించి నిరసన తెలియజేశారు.

## చంద్రబాబు అరెస్టు రాష్ట్రానికి చీకటి రోజు

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**



ఆంధ్ర రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నాలుగు దశాబ్దాలుగా ఎనలేని కృషి చేసిన తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ రాష్ట్ర చరిత్రలో చీకటి రోజు అని రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌రాజు అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా నిరాహార దీక్ష చేస్తున్న జగన్‌మోహన్‌రాజు ఆదివారం రాత్రి పార్టీ అధినేతకు ఎసిబి కోర్టు రిమాండ్ విధించిన నేపథ్యంలో కొవ్వుత్తులతో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసిన చంద్రబాబు నాయుడును జగన్ సర్కార్ పక్కా ప్రణాళికతో ఫ్యాక్షన్ రాజకీయాలతో స్కిల్‌డెవలప్‌మెంట్ నిధులు దుర్వినియోగం చేశారని ఇరికించారని ఆరోపించారు. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుం దని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సునిషిత గమనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును కేసుల్లో ఇరికించడం ద్వారా ప్రతీకారం తీర్చుకున్నానని భావిస్తున్న జగన్‌కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, మాజీ జిల్లా అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి, వీరబల్లె మండల కమిటి అధ్యక్షులు భానుమూర్తి రాజు, వాణి, సోహైల్, సూర్య, మున్నా పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు రిమాండ్‌తో జిల్లాలో ఆందోళనలు

### – 144 సెక్షన్ అమలు చేయాలని జిల్లా ఎస్పీలకు ఆదేశాలు

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

మాజీ సీఎం చంద్రబాబునాయుడు అరెస్టు అనంతరం ఆదివారం ఏసీబీ కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడంతో కడప, అన్నమయ్య జిల్లాలోని టీడీపీ అధినాయకుల్లో తీవ్ర అసహనం చోటు చేసుకుంది. 36 గంటలు గడిచినా ఏసీబీ చంద్రబాబుకు షాక్ ఇవ్వడంతో టీడీపీ శ్రేణుల్లో తీవ్ర అసహనం చోటు చేసుకుంది. చంద్రబాబు లాయర్ లూథ్రా ప్రయత్నించినప్పటికీ రేపు దాని కోసం హైకోర్టుకు బాబు లాయర్లు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు అరెస్టు మాత్రమే కాకుండా లోకేష్‌ను కూడా అరెస్టు చేయాలని కుట్ర పన్నుతున్నారని టీడీపీ నాయకులు వాపోతున్నారు. ఇందులో భాగంగా తెదేపా నాయకులు రాష్ట్రబంద్‌కు పిలుపు నిచ్చారు. పలు చోట్ల తెదేపా నాయకులు రాస్తా రోకోలు, రిలే నిరాహార దీక్షలు, కొవ్వొత్తులు నిరసన ప్రదర్శ నలు చేపట్టారు.




## కడపకు చేరుకున్న కొత్త ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

### – ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికిన ఏఎస్పీ, డీఎస్పీలు

### – నేడు బాధ్యతల స్వీకరణ



**కడప క్రైం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

కడప ఎస్పీగా నియామకమైన సిద్ధార్థ్ కౌశల్ ఆదివారం కడప చేరుకున్నారు. విజయవాడ నుంచి కడపకు విమానంలో వచ్చిన ఆయనకు స్థానిక ఎయిర్ పోర్టులో అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు, డీఎస్పీలు ఎండీ షరీఫ్, బాలస్వామిరెడ్డి, సీఐలు అశోక్‌రెడ్డి, వెంకటకుమార్, ఆర్ఐలు సోమశేఖర్ నాయక్, ఇతర సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి కడప చేరుకున్న ఎస్పీ సోమవారం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

## వ్యవస్థను శాసించే స్వభావం కలిగిన వ్యక్తి చంద్రబాబునాయుడు

**చాపాడు సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



వ్యవస్థను శాసించే చేసే స్వభావం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కలదని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి విమర్శించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10, 12 కేసుల్లో ఆండ్ రిస్పెటర్ బెయిల్‌తో నడుస్తున్న వ్యక్తి చంద్రబాబు అని ఆయనకు ఒక్క కేసులో కూడా క్లీన్ చిట్ లేదని దుయ్యబట్టారు. అవినీతి, ఆరోపణలు, కూలంకుశంగా విశ్లేషించి సిఐడి రిమాండ్ రిపోర్టు కోర్టుకు సమర్పించడం జరిగిందన్నారు. ఓటుకు నోటు కేసులో హైదరాబాదు నుండి విజయ వాడకు మకాం మార్చా డన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కాకుండా, ఇన్కమ్ టాక్స్ అధికారులు కూడా నోటీసు లు ఇచ్చిన వివరణ ఇవ్వమని అడిగితే నోరు మెదప లేద న్నారు. ఆ కేసులో మాజీ మంత్రి అచ్చంనాయుడు అరెస్ట్ కావడం జరిగిందన్నారు. స్వార్థం కోసం పోలవరాన్ని తాకట్టు పెట్టిన ఘనత చంద్రబాబు దేనన్నారు. సొంత మామకు, బావ మరదులు, తమ్ముళ్లకు ద్రోహం చేసిన నీకు విచ్చలవిడి అవినీతి బట్టబయ లైంది, పాపం పండింది, సరైన సమయం వచ్చిం దన్నారు. తప్పు చేశావనభయంతోనే ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో న్యాయ వాదులను రప్పించుకున్నావు అని విమర్శించారు. ఈయన వెంట చాపాడు మండల అధ్యక్షులు లక్ష్మయ్య, మండల కన్వీనర్ రాజ శేఖర్ రెడ్డి, అన్నవరం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## వన్నె తరగని తెలుగు తేజాలు విశ్వనాథ, వడ్డాది

ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి



వైవీయూ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

జ్ఞానపీఠ పురస్కారం పొందిన తొలి తెలుగు కవి విశ్వనాథ సత్యనారాయణ, చిత్రకళా ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వడ్డాది పాపయ్య వన్నె తరగని తెలుగు తేజాలని యోగివేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో 'కవిసమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ 129వ జయంతిని, ప్రముఖ చిత్రకారుడు వడ్డాది పాపయ్య 103వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా యోగి వేమన విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి విశ్వనాథ సత్యనారాయణ, వడ్డాది పాపయ్య చిత్రపటాలకు పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. మూలమల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ విశ్వనాథ చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదని, కావ్యాలు, కవితలు, నవలలు, నాటకలు, పద్య కావ్యాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు వంటివి అసంఖ్యాకంగా రచిం చారన్నారు. భారత ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించగా, ఆంధ్ర ప్రభుత్వం ఆస్థానకవిగా నియమించి గౌరవించిందన్నారు. పాపయ్య రేరాణి, అభిసారిక, భారతి, చందమామ, యువ పత్రికల్లో పనిచేసి తన కళాప్రతిభతో వాటి స్థాయిని పెంచారన్నారు. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ విశ్వనాథ సత్యనారాయణకు భారతీయ ఆర్ష సంస్కృతి పట్ల, తెలుగు నేల పట్ల మక్కువ ఎక్కువని, అందువల్ల ఆయన రచనల్లో అవి స్పష్టంగా ప్రతిఫలిస్తుంటాయన్నారు. గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు మాట్లాడుతూ విశ్వనాథ సాటి కవుల్లోని ప్రతిభను గుర్తించి గౌరవించే వారన్నారు. కార్యక్రమంలో కె.రాజారెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, సిబ్బంది పి.చంద్రకిశోర్, అరుణ, పాఠకులు రంగ, బాలరాజేశ్వర రెడ్డి, సురేష్, రవి పాల్గొన్నారు.

## మంగంపేట పాట్లు... బెంగళూరులో ప్లాట్లు

– కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలతో అధిక లాభాలు

– కొంత మంది అక్రమ ముగ్గురాయి దందాతోనే ప్లాట్లు కొన్నారని ఎటు చూసినా గుసగుసలు





ఓబులవారిపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థను నమ్ముకొని లక్షలాది మంది కార్మికులు ఉద్యోగులు, వ్యాపారులు జీవనం సాగిస్తున్నారు. అయితే కొంత మంది మంగంపేట వాసులు ఇతరత్రా ప్రాంతాలకు చెందిన వారు వివిధ రకాలుగా వ్యాపారాలు సాగిస్తూ కొంత జీఎస్టీ నిబంధనల పేరుతో ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ కొంత చేతివాటం ప్రదర్శిస్తూ నల్లధనాన్ని తెల్ల ధనంగా మార్చుకొని మంగంపేటలో ఎంతో మంది ప్రజలు ఇళ్లు భూములు కోల్పోయి నిరాశ్రయులుగా ఉన్నా ఉద్యోగాలు లేక ఉపాధి లేక ఉన్న యువకులు వందల సంఖ్యలో ఉన్నారు. అయితే ఇక్కడ ఎన్నో పాట్లు పడుతున్న అగచాట్లు పడుతున్న కొందరు ధనార్జనే ధ్యేయంగా అక్రమ ముగ్గురాయి వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయలు వెనకేసుకొని మంగంపేటలో పాట్లు పడుతుంటే పోలీసులు కోరల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఆ డబ్బును ఏమి చేసుకోవాలో తెలియక బెంగళూరులో పదుల సంఖ్యలో కొందరు వ్యాపారులు 6 కోట్ల పైగా ఇంటి స్థలాల ప్లాట్లు కొనుగోలు చేసి తన వ్యాపార సామ్రాజ్యాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా విస్తరించుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. అటు ఏపీఎండీసీ అధికారులతో పైరవీలు చేస్తూ అధికారులకు మంచిగా కొందరు లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని గనులలో వివిధ శాఖల్లో పని చేస్తున్న వారు చేతివాటం ప్రదర్శిస్తూ కోట్లాది రూపాయలు వ్యాపారం సాగిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. అన్నీ ఉన్నాఅల్లుడి నోట్లో శని అన్న చందంగా ఏపీ ఎండీసీ సంస్థలు అటు అధికారులు, ఇటు పాలకులు కొంత మందికే అందలం ఎక్కిస్తూ అన్ని వ్యాపా రాలు అన్నీ ఉన్న వారికి ఆర్థికంగా ఉన్నవారికే అందేలా చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి అక్రమంగా తరలివెళ్లిన వేల టన్నుల ముగ్గురాయి కోట్లాది రూపాయలు విలువ చేసే ముగ్గురాయిని రికవరీ చేయించి ఏపీ ఎండీసీ సంస్థకు నష్టం వాటిల్లకుండా న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కార్మిక నాయకులు, ఆర్థిక విశ్లేషకులు కోరుతున్నారు.

## చంద్రబాబునాయుడు నిష్కళంకితుడిగా రావాలని చర్చిలో ప్రార్థన




ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా స్థానిక ఎస్సీఎన్నార్ కళాశాల రోడ్ నందలి గాడ్స్ గ్రేస్ చర్చి నందు పాస్టర్ శివానందరెడ్డి నేతృత్వంలో ప్రార్థనలు జరిపిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మల్లికార్జున, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ కార్యదర్శి సిద్ధయ్య, సిబిఎన్ ఆర్మీ ఇన్ఛార్జ్ సిజె వెంకట సుబ్బయ్య, నందమూరి యువ సేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు సురేష్ కుమార్, జిఎస్ చాంద్ బాష, సతీష్ పాల్గొన్నారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేత

కడప, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



వల్లూరు మండలం పైడికాల్వ గ్రామంలో వైసీపీ నాయకులు కల్లూరు ప్రతాప్ రెడ్డి అతని అనుచరులతో కలిసి వంద కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కమలాపురం టీడీపీ ఇన్ఛార్జి పుత్తా నరసింహారెడ్డి, యువనాయకులు పుత్తా చైతన్యరెడ్డిలకు క్రేన్ సాయంతో గజమాలతో గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. వైసీపీ నాయయకులు కల్లూరు ప్రతాప్‌రెడ్డికి తెదేపా కండువా వేసి పార్టీలోకి పుత్తా నరసింహారెడ్డి, పుత్తా చైతన్యరెడ్డిలు స్వాగతం పలికారు.

## సనాతన ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేది లేదు



ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్10, ప్రభాతవార్త

సనాతన ధర్మాన్ని కించపరుచూస్తూ మాట్లాడితే ఊరుకునేది లేదని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చీతిరాల నాగార్జున పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నామఎరుకలయ్య ఆశ్రమంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రొద్దుటూరులోని వివిధ సం ఘాల నాయకులు హాజరయ్యారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చీతిరాల నాగార్జున మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కించపరిచే వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, మా మనోభావాలను దెబ్బతీసే హక్కు వారికి ఎవరి చ్చారు అని నిలదీశారు. ప్రొద్దుటూరు ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఉదయనిది స్టాలిన్ వ్యాఖ్యలకు నిరసనగా త్వరలో కార్యాచరణ ఏర్పాటు చేస్తామని ప్రొద్దుటూరు వ్యాప్తంగా నిరసనలు చేపట్ట బోతున్నామని తెలియజేశారు. బిజెపి ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి అయిన గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిఒక్క కుల సంఘము సామాజిక సంస్థలు అందరూ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయాలని పిలుపునిచ్చారు. బిసి ప్రజా చైతన్య సమాఖ్య కార్యదర్శి భాస్కరరావు మాట్లాడుతూ ఉదయనిధి వ్యాఖ్యలను ఖండిస్తూ సనాతన ధర్మాన్ని కించపరచే విషయాన్ని ప్రతి ఒక్కరూ వారి కుల సంఘాలలో ఈ విషయాన్ని తెలియ జేసి సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో శివోహం కమిటీ అధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి, మాదాసు మురళిపాల్గొన్నారు.

## గెస్టు ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానము

వైవీయూ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో జంతుశాస్త్రమును బోధించుటకు అర్హత కలిగినటువంటి అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు వారి బయోడేటా ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని 11/9/2023 సోమవారం ఉదయం 11 గంటలకు జరిగే ఇంటర్వ్యూకి హాజరు కావలసిందిగా కోరారు.వివరాలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ 9849765838 మరియు జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి రవిశేఖర్ 9441689606 తెలియజేశారు.

## భాషోపాధ్యాయులకు చిరస్మరణీయుడు సిద్ధయ్య



ప్రొద్దుటూరుఅర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

భాషా పండిత వ్యవస్థను రద్దుచేసి వారికి వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించడానికి విద్వాన్ ఏసి సిద్దయ్య సంకల్పం చేశారని బాషోపాధ్యాయ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సిద్దయ్య సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సుదీర్ఘకాలంగా ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించిన ఉన్నతీకరణ ఫలాలను పొందడంలో సిద్దయ్య వేసిన బీజం ఎనలేనిదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య మాట్లాడుతూ భాషా పండితుల సంక్షేమానికి సిద్దయ్య గట్టి పునాది వేశారని, చినుకు చినుకు కలిసి సముద్రమైనట్లు ఒక కేడర్ సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా బలమైన సంఘంగా నిర్మించడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. 1/2005 చట్టానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు వరకు న్యాయపోరాటం చేసిన ఘనత ఆయనదని పేర్కొన్నారు. సర్వీసు రూల్స్ సాధనలో, కేడర్ నామన్క్లేచర్ మార్పులోనూ విశేష కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. కోశాధికారి భోగ గంగాధర్ మాట్లాడుతూ సిద్దయ్య వ్యవస్థాపకుడుగా మొదలైన ఒక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది భాషా పండితుల కలను నెరవేర్చిన గొప్ప సంఘంగా ఆవిర్భవించడంలో సిద్దయ్య పాత్ర చిరస్మరణీయమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు వారాది మధు , జింకా శేఖర్, వెన్నపూస రామసుబ్బారెడ్డి, చాంద్ బాషా, బాబా, సుధాకర్, ఓబులేసు, ప్రసాద్, చంద్ర శేఖర్ , గురివిరెడ్డి , శ్రీనివాసులరెడ్డి, కృష్ణయ్య , రమణమూర్తి, శాంతా రాం, సుబ్బయ్య ప్రభాకర్ రెడ్డి , దాస్ పాల్గొన్నారు .

## మౌలిక వసతులపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం




ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కడపలో రాయలసీమ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగ పాల్గొన్నా ఎంపీజే రాష్ట్ర సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ షేక్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్, రాష్ట్ర కార్యదర్శి షేక్ సలీం, కడప జిల్లా అధ్యక్షుడు జాకిర్ ఉమ్రి మాట్లాడుతూ ఎంపీజేను రాయలసీమలో ప్రటిష్ట పరుచుటకు కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు. ఎంపీజే ఆశయాలు లక్ష్యాలు కార్యకర్తల ముందు ఉంచారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సామాన్య ప్రజలకు కావలసిన మౌలిక వసతుల గురించి విద్య, వైద్య, ఆహార , మానవ హక్కుల గురించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రతి ఒక్క రికి ఇవి దొరికినప్పుడే సుఖ సంతోషాలతో ఉండగలరని అన్నారు. దీనికోసం మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కడపలో రాయలసీమ కార్యకర్తల సమా వేశంలో ముఖ్యఅతిథిగ పాల్గొన్నా ఎంపీజే రాష్ట్ర సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ షేక్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్ గారు, రాష్ట్ర కార్యదర్శి షేక్ సలీం, కడప జిల్లా అధ్యక్షుడు జాకిర్ ఉమ్రి వీరు మాట్లాడుతూ ఎంపీజే ను రాయల సీమలో ప్రటిష్టపరుచుటకు కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు ఎంపీజే ఆశ యాలు లక్ష్యాలు కార్యకర్తల ముందు ఉంచారు. ప్రజా సమస్యలు ఎప్పటిక ప్పుడు పరిష్కరిస్తూ సామాన్య ప్రజలకు కావలసిన మౌలిక వసతుల గురించి విద్య, వైద్య, ఆహార, మానవ హక్కుల గురించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రతి ఒక్కరికి ఇవి దొరికినప్పుడే సుఖ సంతోషాలతో ఉండగలరని అన్నారు. దీని కోసం కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## ఉదయ నిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దగ్ధం





ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

తమిళనాడు డీఎంకే పార్టీకి చెందిన ఉదయ నిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ స్టాలిన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జాతీయవాద రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.పెరుగు భవాని శంకర్ యాదవ్ మరియు రాజయోగి వెంకటయ్య స్వామి, పల్లవోలు ఆధ్వర్యంలో హిందూ ధర్మ రక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి స్టాలిన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డా.పెరుగు భవానీ శంకర్ మాట్లాడుతూ సృష్టి ప్రారంభం నుంచి పరిఢవిల్లుతూ ప్రపంచానికి జ్ఞాన భిక్షను పెట్టిన సనాతన దర్మం, ధర్మమే స్తంభాలుగా నిలిచి సమాజ రక్షణ కోసం అనాది నుంచి వస్తున్న ఏకైక దర్మం. ఇది ఏ ఒక్క వ్యక్తిచే కానీ, ఏ ఒక్క మత గ్రంథంతో కానీ రూపుదిద్దుకొన్నది కాదు. సనాతన మూఢ విశ్వాసాల పుట్ట కాదు. ఇది విజ్ఞాన సిరులతో నిక్షిప్తమైన దర్మం. వేదావిర్భావంతోనే ఉద్యమించింది. వేదాలు విజ్ఞాన ప్రతిరూపాలన్నారు. సర్వే జనా: సుఖినోభవంతు అన్నది ఒక సనాతన ధర్మమే. ప్రతి జీవిలో పరమ్మాతను దర్శించమని చెబుతూ తద్వారా మోక్ష సాధనకు మార్గం చూపిన ధర్మం. ఇలాంటి సర్వోత్కృష్టమైన సనాతన దర్మాన్ని వైరల్ వ్యాధులతో పోల్చుతూ దాన్ని నిర్మూలించాలన్న స్టాలిన్ వ్యాఖ్యలు అతని దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. స్టాలిన్ వ్యాఖ్యలను ఇండియా కూటమి ఖండించకపోవడం చూస్తే ఈ కలగూరగంప కూటమికి హిందూ ధర్మం పట్ల ఎంత ద్వేషం ఉందో అర్థమవుతోందన్నారు. స్టాలిన్ చేసిన దుర్మార్గ వ్యాఖ్యలను జాతీయ వాద రచయితల సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. భారత ప్రజలకు స్టాలిన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అతని దిష్టిబొమ్మను దగ్ధం చేశామని స్టాలిన్ వ్యాపార సంస్థలు సన్ నెట్ వర్క్, సన్‌టీవీలను ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాపాడు మండలంలోని వివిధ గ్రామాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్‌ను అడ్డుకోవడం తగదు

– జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



తమ పార్టీ అధినేత జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పార్టీ కార్యక్రమాలకు హాజరై కార్యకర్తలతో మాట్లాడేందుకు హైదరా బాదు నుంచి విజయవాడకు విమా నంలో వస్తుంటే విమానాశ్రయంలో అడ్డుకోవడం విచారకరమని పులివెం దుల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ మండిపడ్డారు. ఈ విషయాన్ని ఆయన వేంపల్లెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అరెస్టు అయిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును పరామర్శిం చడానికి వెళ్తున్నారనే అనుమానంతో విమానాశ్రయంలో అడ్డుకోవడమే కాకుండా రోడ్డు మార్గంలో వస్తుంటే అక్కడ కూడా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి రావాలంటే వీసా, పాస్‌పోర్టు కావాలనే దుస్థితి దాపురించిందన్నారు. అక్కడ ఉన్న పోలీసు అధికారులు వీసా, పాస్‌పోర్టు అడగడం శోచనీయమన్నారు. అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ఏపీలో ఇతర పార్టీల నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు మాట్లాడ డానికి, తిరగడానికి కూడా స్వేచ్ఛ లేదని విచారం వ్యక్తం చేశారు.

## ఆత్మహత్యలు వద్దు.. బతికి సాదిద్దాం..




కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ (పీఎస్‌యూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన బాగా చదవండి.. ఆత్మహత్యలు వద్దు! బతికి సాదిద్దాం!! అనే పోస్టరును కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ ఆవిష్కరించారు. పోస్టరు ఆవిరణ అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ దేశంలో ఏదో ఒక చోట ప్రతి నిత్యం అనేక మంది విద్యార్థులు, యువత, రైతులు తొందరపాటు నిర్ణయంతో ఆత్మహత్యలు చేసుకొని తనువు చాలిస్తున్నారు. దీని కారణంగా వారి కుటుంబ సభ్యులు అనాథలవుతున్నారని తెలిపారు. ఆత్మహత్యల నివారించాలనే ఉద్దేశంతో పీఎస్‌యూ ఆధ్వర్యంలో అనేక సదస్సులు నిర్వహించి విద్యార్థులను యువతను చైతన్యం చేయడం చాలా మంచి కార్యక్రమని అభినందించారు. పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి నాలుగు నెలలోనే రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల విద్యార్థులు తమ విద్యా సంస్థలలో ఒత్తిడి కారణంగా ఆత్మహత్య యత్నం చేసుకుంటున్నారన్నారు. ఆత్మహత్యలు ఆపాలంటే ప్రతి విద్యా సంస్థలో సైకాలజిస్ట్ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. ఆత్మహత్యలు వద్దు బతికి సాధిద్దాం అనే అంశంపైన పీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో సదస్సులు, సెమినార్లు నిర్వహించి విద్యార్థులు యువతను చైతన్యం చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, నాగేంద్ర, గోపి, ఆర్‌వైఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు తెలుసుకోవడం అవసరం





కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

కడప నగరం నూర్‌జహాన్ ఫంక్షన్ హాలులో మన భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు వారి చిత్ర పటాలతో పాటు వారి జీవిత విశేషాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇందులో ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, యూఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీఖాన్ పాలొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు ఉద్యమాలలో తమ ప్రాణాలను త్యాగం చేసిన దాదాపు 350 మంది స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో పాటు వారి చరిత్రలను కూడా ఇక్కద ప్రదర్శన ఏర్పాటు చేయడం ఎంతో విశేషమని కొనియాడారు.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.ఎస్.అమీర్‌బాబు**

స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల చిత్రపటాల ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి వి.ఎస్.అమీర్‌బాబు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మరియు అతి భారీ సంఖ్యలో ముస్లిం మైనార్టీ మత పెద్దలు, సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండకు శాశ్వతంగా రెండు ఆర్టీసీ సర్వీసులు

– ఆర్ఎం రాము

తంబళ్లపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండకు టీటీడీ బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే శాశ్వతంగా ప్రతి సోమవారం రెండు ఆర్టీసీ సర్వీసులు కేటాయిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రాము తెలిపారు. ఆదివారం ఆయన మల్లయ్యకొండ మహాశివున్ని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మల్లయ్యకొండపై జరిగిన అభివృద్ధి పనులపై ఆయన స్పందించి ఇంతటి అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదర్శప్రాయుడుగా నిలిచాడని కొనియాడారు. అనంతరం కొండపై గౌరీదేవి ఆలయం, వీరన్న గెవి, ఎలకతీర్థం, భగీరథి, నిచ్చెనకొండ, పుష్కరిణి సందర్శించి ఆస్వాదించారు. ఆయన వెంట మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, దేవాదాయశాఖ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, ఆలయ కమిటటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ సమస్యలపై షార్ట్ ఫిల్మ్

మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

సీనియర్ సిటిజెన్స్ సమస్యలపై త్వరలో షార్ట్ ఫిల్మ్ తీయనున్నట్లు ఆసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలక్రిష్ణ అన్నారు. ఆదివారం స్థానిక బెంగళూరురోడ్డులోని జీఆర్‌టి ఉన్నత పాఠశాలలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ నవలా రచయిత టీఎస్ఏ క్రిష్ణమూర్తి షార్ట్‌ఫిల్మ్ కథను రచిస్తారన్నారు. వచ్చే నెలలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్, శకుంతలమ్మ, జగన్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నిరసనకారులను అడ్డుకున్న పోలీసులు



పెద్దమండ్యం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు ఏ తప్పు చేయని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా పెద్దమండ్యం లో నిరసనచేపట్టడానికి బయలుదేరుతున్న సమయంలోపోలీసులు నిర్బందించారని మండల మాజీ అధ్యక్ష్యుడు సిద్దవరంప్రసాద్ అన్నారు. ఆదివారం మండలంలోని సిద్దవరంలో టిడిపి కార్యకర్తలు మైసూరి శ్రీనివాసులు,పెద్దన్న, మోహనా, నాగేశ్వర్‌రెడ్డి, శేషాద్రి, మహబూబ్‌బాషా, సయ్యద్‌వహాబ్, బాబు, రామక్రిష్ణారెడ్డి జిల్లా కార్యనిర్వాహకాధికారి విశ్వనాధయాదవ్ అడ్డుకున్నారు. జగన్ నిరంకుశత్వపాలనకు ఇది నిదర్శనమని దీనికి భారీ మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. అక్రమ కేసులు నిలబడవని నిజం నిలకడగా బయటపడుతుందన్నారు. అవినీతి రాజ్యమేలుతుందనీ, కక్షసాధింపులే లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ముప్పతిప్పలు పెడుతూ హింసిస్తున్నారని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి




రాయచోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించాలని అన్నమయ్య జిల్లా ఎమ్మార్పియస్ రాజు మాదిగ డిమాండ్ చేశారు. ఆయన యంయస్‌పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదగ ఆదేశాల మేరకు మహాజన సోలిసిస్టు పార్టీ రా ష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ మాదగ చూచనల మేరకు షెడ్యూలు కులాల ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కొరకై రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నరు. అందులో బాగంగా అన్నమయ్య జిల్ల కలక్టరేట్ వద్ద సంచేపల్లె మండల యమ్మార్పియస్ సీనియర్ నాయకుడు ఈపూరి వెంకట్రమణ అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 18 నుండి 22వ తేదీ వరకు జరుగు సందర్బంగా యస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమమంలో వెంకటేష్, మహేష్, భాస్కర్, చరణ్, రాజేష్, ప్రణీత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబల్లిలో జనసేన కిట్ల పంపిణీ



వీరబల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

మండలంలోని సానిపాయ గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ నియోజకర్వ నాయకుడు అతికారి దినేష్ చేతుల మీదగా మండల జనసేన నాయకులు గుగ్గిళ్ళ నాగార్జున ఆద్వర్యంలో జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలో 230 క్రయా శీలక కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. జనసేన బలోపేతం చేయాలన్నారు. ముఖ్యంగా వేచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా జనసేనని ముఖ్యమంత్రి అవుతారని జోష్యం చెప్పారు. ఈ సందర్బంగా సానీపాయ గ్రామంలో టిడిపి,వైసిపి 50 కుటుంబాలు జనసేనలో చేరారు. మెదటగా చెక్ పోస్టు నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంమలో వీర మహిళలు, రెడ్డి రాణి, రూప,తదితరులు పాల్గొనా న్నరు.

## న్యాయానిదే విజయం..

– వైఎస్ఆర్‌సీపీ జిల్లా యూత్ కన్వీనర్ వీరబల్లి సునీల్‌రెడ్డి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

ప్రజలకు జవాబుదారులమని నమ్మే వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి. అయితే దానికి పూర్తి విరుద్ధం ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు అని వైఎస్ఆర్‌సీపీ జిలాన్ల యూత్ కన్వీనర్ వీరబల్లి సునీల్‌రెడ్డి అన్నారు. స్కాం జరగకూడదనే మేము బలంగా ప్రజల తరుపున కోరుకున్నామని తెలిపారు. గత టీడీపీ పాలనలో అవినీతి జరిగిందని ఆరోపించారు. దేశంలో ఇంకా న్యాయం ఉందంటే ఇందుకు నిదర్శనం ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్టే అని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం కడపలో విలేకరులతో వైకాపా నేత సునీల్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవస్థలను మేనేజ్ చేయడంలో విపక్షనేత చంద్రబాబునాయుడు దిట్టన్నారు. కానీ అన్ని వేళలా మేనేజ్ చేయడం కుదరదని ఈ అరెస్టుతో రుజువైందన్నారు. న్యాయానిదే అంతిమ విజయం అవుతుందన్నారు. నిజంగా ఎన్టీఆర్ ఆత్మ శాంతిస్తుందని పేర్కొన్నారు. అరెస్టును సానుభూతి కోసం టీడీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా శశిభూషణ్‌రెడ్డి



కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా 3వ సారి వంగల శశిభూషణ్ రెడ్డి ఎన్నికయ్యారు. గతంలో రెండు సార్లు ఆయన జిల్లా అధ్యక్షునిగా పని చేశారు. ఆ అనుభవంతో రాష్ట్ర అధిష్టానం మూడో సారి జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగింది. తనకు పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ రపభుత్వం అరాచక పాలన, భూదందా, ఇసుక మాఫియా నిర్వహిస్తోందని వారి ఆట కట్టించేందుకు తగు చర్యలు చేపడతానన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టు సరైంది కాదని భాజపా తరుపున ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాజపా మాజీ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మిరెడ్డి, భాజపా సీనియర్ నాయకులు చేపూరి శారద శోభాయి, చలపతి, షిండే భాస్కర్, బాలకృష్ణ యాదవ్, లక్ష్మణరావు, రామకృష్ణారెడ్డి, భాజపా యువ నాయకులు బత్తల పవన్, బొమ్మన విజయ్, కల్యాణ్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు టిక్కెట్టుతో పాటు శ్రీశైలం దర్శన టిక్కెట్లు

మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

ఆర్టీసి బస్సు టిక్కెట్లతో పాటు శ్రీశైలం దర్శన టికెట్టు కూడా డిపో రిజర్వేషన్ కౌంటర్‌లో జారీ చేయనున్నట్లు ఆర్టీసి రెండవ డిపో మేనేజర్ ఆర్‌సి నిరంజన్ తెలిపారు. మదనపల్లె డిపో నుంచి ప్రతిరోజూ 3.40గంటలకు బయలుదేరు తుందన్నారు. దర్శనం రూ.500, అతి శ్రీఘ్రదర్శనం రూ.300, శ్రీఘ్రదర్శనం రూ.150 చెల్లించాలన్నారురర. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వివాహ వేడుకల్లో రిటర్న్‌గిఫ్ట్

మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

పెళ్లి వేడుకల్లో వధూవరులకు బహుమతులు ఇవ్వడం ఆనవాయితీ అయితే వివాహానికి వచ్చిన వారికి మొక్కలు అందించిన సంఘటన పట్టణంలోని సుబ్రమణ్యంస్వామి ఆలయంలో ఆదివారం జరిగింది. పట్టణానికి చెందిన సందీప్, శైలజల వివాహానికి బంధుమిత్రులు హాజరయ్యారు.వివాహానికి హాజరైన వారందరికి హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్‌సిద్దిక్, నూతన వధూవరులు మొక్కలు అందించి అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు హనీఫ్, పురుషోత్తం, అర్షద్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం

జడ్పిటిసి ఉదయక్‌కుమార్



మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలంలోని చీకలుబైలు పంచాయతీ ఎగువ దొనబైలు, వేంపల్లి, కొండమీదతాండా గ్రామాలకు రోడ్డు పనులు ఆదివారం జడ్పిటిసి ఉదయ్‌కుమార్‌చే ప్రారంభించారు. పట్టణానికి సుమారు 12కిలోమీటర్ల దూరంలోని గ్రామీణ ప్రాంతాలైన చీకలుబైలు, ఎగువదొనలైబు, దొనబైలు వంటి మారుమూల గ్రామాలకు వెళ్ళాలంటే కానినడకన వెళ్ళాల్సి వచ్చేది. అనేక సంవత్సరాలుగా రోడ్లుకోసం అధికారులకు పలుసార్లు అర్జీలు ఇచ్చామని ఇప్పటికి కల నేరవేరినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు జడ్పిటిసికి విన్నవించుకోగా ఆయన ఉన్నతాధికారులకు తెలిపి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల దృష్టికి తీసుకెళ్లి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎగువ దొనబైలు రూ.3.60 కోట్లు, గుట్టకిందపల్లె నుంచి కొండమీద తాండాకు రూ.2.41కోట్లుకు తారురడ్డు పనులు ప్రారంభించారు. సుమారు రూ.40కోట్లతో తారురోడ్డు పనులు నిధులు విడుదల చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషా, జడ్పిటిసి ఉదయ్‌కుమార్‌లకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదెమనంమ, పారాసి, ఎంపిటిసి సుభాషిని, జగదీష్, గ్రామస్థులు, మొహన్, లోకేశ్వర్‌రెడ్డి, వెంకటరమణ, నారాయణ, జయ, నారాయణరెడ్డి, సాయిశేఖర్‌రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్సలు పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం జరిగింది. ముదివేడు పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. పిటిఎం మండలం మల్లెలకు చెందిన బాలక్రిష్ణశాస్త్రీ(65) కుమారుడు చంద్రశేఖర్‌శాస్త్రీలు కారులో శుక్రవారం మదనపల్లెకు వస్తుండగా తమిళనాడుకు చెందిన విజయమనోహర్ లారీలో అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి కడప బండల లోడుతో తమిళనాడుకు వెలుతున్న దారిలో కురబలకోట మండలం దొమ్మన్నబావి సమీపంలో ముందు వెలుతున్న బాలక్రిష్ణశాస్త్రీ కారును ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌తో పాటు కారులో ప్రయాణీస్తున్న శాస్త్రీ తీవ్రంగా గాయపడ్డారు. జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ పరిస్తితి విషమంగా మారడంతో బెంగుళూరుకు రెఫర్ చేశారు. శుక్రవారం నుంచి చికిత్సపొందుతున్న బాలక్రిష్ణ శాస్త్రీ ఆదివారం ఉదయం మరణించాడు. ముదివేడు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో శవపరీక్షలు నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య నాగరత్నమ్మ, కుమారుడు చంద్రశేఖర్‌శాస్త్రి, కుమార్తె చంద్రకళలు కలరు.

## టిడిపి మండల అధ్యక్షులు రిమాండ్‌కు తరలింపు



మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

టిడిపి నాయకులుపై అలర్ల కేసుల్లో పలువురిపై కేసులు పెట్టిన విషయం విధితమే. ఇందులో బాగంగానే ఆదివారం మదనపల్లె టిడిపి మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఆసుపత్రి నందు వైద్యపరీక్షల అనంతరం మదనపల్లె రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దొమ్మలపాటి యశ్వీరాజ్‌లు దేవరింటి శ్రీనివాసులకు దైర్యం చెపుతూ ఉద్దేశపూర్వకంగా అంగల్లు కేసులో పేరు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆరోపించారు.

# అన్నిటిలో ఆదా చేయవచ్చు

అత్యవసరాలకు ఖర్చు చేయడం ఎలాగూ తప్పదు. మిగతా అవసరాల్లో ఏది ముఖ్యమో.. ఏవి కావో తెలుసుకోవడం దగ్గరే జాగ్రత్త పడవలసి ఉంటుంది. మనం చేస్తున్న ఇతర ఖర్చుల ప్రాధాన్యం తెలుసుకోగలిగితే వృథా వ్యయాన్ని నివారించినట్లే. సామాన్య కుటుంబాల్లో ఈ అవగాహన తప్పనిసరి చేసుకోవాలి. అలా అయితే ప్రతి కుటుంబం నెలకు కొంత ఆదా చేసుకోవచ్చు. అది ఇతర అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. పెద్ద ట్యూబ్‌లెట్ల, 60 వాల్టుల బల్బుల వాడకాన్ని సందర్భాన్ని బట్టి తగ్గించుకుంటే చాలా వరకు విద్యుత్ బిల్లు తగ్గుతుంది. తక్కువ సామర్థ్యంతో అధిక వెలుగులు అందించే సీఎఫ్ఎల్ బల్బులు వాడటం శ్రేయస్కరం. వీటి వాడకం వల్ల నెలకు 50 నుంచి 80 యూనిట్ల ఖర్చు తగ్గించుకోవచ్చు. టీవి చూసేటప్పుడు ఇతర గదుల్లోని లైట్లు, ఫ్యాన్లు ఆర్పివేయాలి. చిన్న చిన్న జాగ్రత్తలతో నెలకు 50 యూనిట్ల విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చు. ఇలా చేస్తూ పోతే నెలకు రూ.100 నుంచి రూ.200 వరకు మిగులుతుంది.

నగరంలో ఇంటి చుట్టూ స్థలం ఉండటమే తక్కువ. అదీ పెరడు లాంటివి ఉండటం నగర శివారులలో సొంత ఇళ్లు ఉన్నవారికి సాధ్యం. అలాంటి వారు చుట్టూ ఉన్న స్థలంలో కూరగాయల మొక్కలు పండించుకోవచ్చు. ఇంట్లో వాడిన నీటిని మొక్కలకు అందేలా ఏర్పాటు చేస్తే ప్రత్యేకంగా నీరు పెట్టాల్సిన పని కూడా తప్పుతుంది. ఒక రకంగా నీటిని ఆదా చేసినట్లు అవ్వతుంది. కూరగాయల విత్తనాలు వేసి, ఖాళీ సమయాల్లో మొక్కలకు నీరు అందుతుందా చూసుకుంటే కలుపు మొక్కలు ఉంటే తీసి వేయడం, పాదులు తీయడం, తీగల లాంటి వాటికి తాడు కట్టి వేలాడదీయటం వంటివి చేస్తే శరీరానికి వ్యాయామం అవ్వతుంది. మొక్కల మధ్యలో మంచి గాలిని ఆస్వాదించవచ్చు. ఇంట్లో పండిన కూరగాయలు ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అదేవిధంగా వంట చేసేటప్పుడు పదార్థాలను నీళ్లలో నానబెట్టి ఉడికిస్తే తొందరగా ఉడుకుతాయి. కుక్కర్ వినియోగంతో గ్యాస్ ఆదా అవ్వతుంది. ఇంట్లో వచ్చే చెత్తను, ఇతర వ్యర్థాలు ఒకచోట పోగుచేస్తే సేంద్రియ ఎరువ్వ తయారవ్వతుంది. ఇది మొక్కలకు ఎరువ్వగా ఉపయోగించుకోవచ్చు. సూపర్‌బజార్లకు, కూరగాయల మార్కెట్‌కు వెళ్లిన ప్రతిసారి క్యారీబ్యాగుకు ఒక రూపాయి పెట్టాల్సి ఉంటుంది. అలా కాకుండా మార్కెట్‌లో జూట్ బ్యాగ్‌ల వంటివి కొని వాడితే ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలు దరి చేరవ్వ. క్యారీ బ్యాగ్‌ను ప్రతిసారి కొనాల్సిన అవసరం ఉండదు. ఇంకా సామాన్య, మధ్యతరగతి కుటుంబాల్లో చాలామంది అవసరం లేకపోయినా ద్విచక్ర వాహనం వినియోగిస్తుంటారు. బజారుకు వెళ్లాలన్నా, స్నేహితుల్ని కలవాలన్నా మోటార్‌బైక్‌పై వెళుతుంటారు. అదే సైకిల్ పై వెళితే పెట్రోల్ ఖర్చు తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు. 1




# కోరుకున్నప్పుడే సంతానం

ప్రస్తుతం చాలా మంది ఉన్నత చదువ్వలు, ఉద్యోగ అవకాశాల వేటలో పడి 30 దాటిన తరువాతే పెళ్లికి సిద్ధపడుతున్నారు. భార్య ఒక షిప్టులో, భర్త మరో షిప్టులో పని చేస్తుండటం వల్ల కనీస దాంపత్యానికి నోచుకోలేక పోతున్నారు. యుక్తవయసు దాటిన తర్వాత వివాహం చేసుకోవడంతో పాటు కెరీర్ ధ్యాసలో పడి చాలా మంది పిల్లలను వాయిదా వేసుకుంటున్నారు. ఒక వయసు దాటిన తర్వాత పిల్లల కోసం ప్రయత్నించినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో చాలా మంది ముందే జాగ్రత్తపడుతున్నారు. భార్య అండాలతో పాటు, భర్త వీర్యకణాలను సేకరించి భద్రపరుచుకునే వెలుసుబాటు అందుబాటులోకి వచ్చింది. యుక్తవయసులోనే తమ అండాలను సేకరించి భద్రపరుచుకుంటున్న వారి సంఖ్య ఇటీవల క్రమంగా పెరుగుతుండటంతో ప్రస్తుతం నగరంలో ఈ బ్యాంకుల సంఖ్య పెరుగుతోంది. నగరంలో ఉన్న ఇన్‌ఫెర్టిలిటీ సెంటర్లు చాలా వరకు ఈ క్రయో ప్రిజర్వేషన్ బ్యాంకులను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒత్తిడి, నియమాలు లేని ఆహారపు అలవాట్లు స్త్రీ, పురుషుల హార్మోన్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పెళ్లయిన నాలుగయిదేళ్లకు కూడా పిల్లలు పుట్టక పోవడంతో సంతాన సాఫల్యకేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. వైద్య రంగంలో అనేక సాంకేతిక మార్పులు చోటు చేసుకోవడం, చికిత్సలపై దంపతుల్లో అవగాహన పెరడగం వల్ల చాలా మంది ముందే మేల్కొంటున్నారు. యుక్తవయసులో ఉన్నప్పుడు ఎగ్, స్మెర్మ్ సెల్స్ యాక్టివ్‌గా ఉండటంతోపాటు త్వరగా ఫలదీకరణం చెందే గుణం ఉండటం




# పుణ్యక్షేత్రాల విడిది ఉడుపి



భారత పురాణాలు మనకు ముక్తిని ప్రసాదించే ఏడు దివ్య క్షేత్రాల గురించి తెలియజేశాయి. దర్శన స్మరణ పఠన శ్రవణ మాత్రాననే మానవ్వల సర్వ పాపాలు తొలగిపోయి వారిని భగవంతుని సన్నిధికి చేర్చే అవి అయోధ్య, మథుర మాయ హరిద్వార్, కాశి కంచి అవంతిక ఉజ్జయిని, ద్వారక వాటితో సరి సమానమైన స్థలాలు కర్ణాటక రాష్ట్రంలోని ఉడుపి పరిసర ప్రాంతాలలో ఉన్నాయి.

ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణ క్షేత్రాలలో ఒకటిగా పేరొందిన ఉడుపి ఆ పేరు రావడానికి సంబంధించి రెండు రకాల కథనాలు వ్యాప్తిలో ఉన్నాయి. ఉడుపి అంటే నక్షత్రాల దేవ్వడు అని అర్థం. నక్షత్రాల దేవ్వడు వెన్నెల రేడు చంద్రుడు కదా! దక్ష శాపం నుండి సదాశివ్వని కృప వలన విముక్తుడైన నెలరాజు శాశ్వతంగా ఆయన శిరమందు నిలిచిపోయే భాగ్యాన్ని పొందిన క్షేత్రం అయినందున ఈ పేరు వచ్చినట్లుగా ఒక కథనం. దీనికి నిదర్శనంగా ఇక్కడ ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయం. రెండవ కథనం ప్రకారం ఉడుపి అన్న పదం 'ఒడిపు' అన్న తుళు పదం నుండి వచ్చినది. దానికి అర్థం పవిత్ర గ్రామం. జగన్నాటక సూత్రధారి శ్రీకృష్ణుడు కొలువైన ప్రదేశం. ఉడుపి ద్వైత సిద్ధాంత సృష్టి కర్త అయిన శ్రీశ్రీశ్రీ మధ్వాచార్యుల జన్మస్థలం. పదమూడవ శతాబ్దంలో ఇక్కడ శ్రీకృష్ణ విగ్రహం ప్రతిష్ఠించి మఠాన్ని స్థాపించారు. అందుకు సంబంధించి ఆసక్తికర సంఘటన ఒకటి ప్రచారంలో ఉంది. మధ్వాచార్యులు సముద్ర తీరంలో నడుస్తుండగా దూరంగా అల్లకల్లోలంగా ఉన్న సాగరంలో ఒక నావ చిక్కుకొని పోయి అందులోని వారు ఆర్తనాదాలు చేస్తుండటం చూసారు. ఆయన వారికి మార్గదర్శకత్వం చేసి క్షేమంగా ఒడ్డుకు చేర్చారు. దానికి ఆ నావికులు కృతజ'తగా ఆయనకి వారి వద్ద ఉన్న కృష్ణ బలరామ విగ్రహాలను బహూకరించారు. బలరామమూర్తిని దగ్గరలోని మాల్పే (వడపాండేశ్వర ఆలయం) అన్న చోట ప్రతిష్టించారు. సాగర తీరంలో నేటికి సందర్శించుకొనవచ్చు. కృష్ణ విగ్రహాన్ని ఉడుపిలో ప్రతిష్టించారు. ఈ విగ్రహాన్ని దేవశిల్పి విశ్వకర్మ రుక్మిణి దేవి నిత్య పూజ కొరకు ద్వాపరయుగంలో ప్రత్యేకంగా తయారుచేసినట్లుగా తెలుస్తోంది. ఉడుపిలోను చుట్టుపక్కల ఎన్నో దర్శనీయ స్థలాలు ఉన్నాయి.



**ఇలా వెళ్లవచ్చు:**

హైదరాబాద్ నుండి ఉడు పికి కారులో వెళితే 734.19 కిలోమీటర్లు ఉంటుంది. హైదరాబాద్ నుండి ఉడు పికి డైరెక్టుగా బస్సులు నడిపే టూరిజం సంస్థలు మూడు ఉన్నాయి. ఫ్లైట్‌లో అయితే హైదరాబాద్ నుండి మంగళూరు వెళ్లి అక్కడి నుండి ఉడుపికి ప్రైవేట్ ట్యాక్సీల్లో వెళ్లొచ్చు.

# ఆనంద శిఖరాలు



భూటాన్ కొండల్లో నెలకొన్న చిన్న దేశం. జనాభా ఎనిమిది లక్షలు. ఇక్కడ ఊరూరా బుద్దిజం ఆనవాళ్లే! నదీతీరంలో, కొండ వాలులో.. ఎక్కడ చూసినా బౌద్ధ మఠాలే కనిపిస్తాయి. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భూటానీయులు చాలా వెనుకబడి ఉన్నారు. ఆ దేశంలో టివి 1999లో మొదలయ్యింది. కానీ పర్యావరణాన్ని పరిరక్షించడంలో వాళ్లు అందరికన్నా ముందున్నారు. బౌద్ధపదంలో నడిచే భూటాన్‌లో గాలి స్వచ్ఛం, నీరు స్వచ్ఛం, భూమి స్వచ్ఛం. ఆ భూమిలో పండే ఆహార ధాన్యాలు కూడా స్వచ్ఛం.



ఆ దేశంలో సాగుబడి నూటికి నూరు శాతం సే ంద్రియ బాటలో సాగుతోంది. భూమి, నీరు కలుషితం కానంత వరకు ఏ దేశవాసులైనా హ్యాపీగా ఉండవచ్చునని అంటారు భూటానీయులు. ప్రపంచంలో సంతోష కరమైన దేశాల్లో ఒకటిగా భూటాన్ గుర్తి ంపు పొందింది. సముద్ర మట్టానికి 7,500 అడుగుల ఎత్తులో ఉండే భూటాన్‌లో హిమాలయాల సోయగాలు, కొండలు, కోనలు చెప్పుకుంటూ పోతే.. ఎన్నో అకర్షణలు. భూటాన్ రాజధాని థింపూ. ఈ దేశంలో ఉన్న ఏకైక అంతర్జా తీయ విమానాశ్రయం పారో నగరంలో ఉంటుంది. చుట్టూ కొండలు, గుట్టలతో ఉండే పారో విమానాశ్రయంలో దిగగానే మంచుతెరలు స్వాగతం పలుకుతాయి. ఆ తెరల చాటు నుంచి ఆకాశాన్నంటే పర్వతాలు కనిపిస్తాయి.

కొండల నడుమ ఉన్న లోయలో పారే పారో నది, తీరం వెంట విస్తరించిన జనావాసాలు, బౌద్ధారామాలు, చూడటానికి రెండు కళ్లూ చాలవ్వ. పారోలో నేషనల్ మ్యూజియం, పురాతన కట్ట డాలు ఉన్నాయి. థింపూలో భారతీయ వంటకాలు దొరుకుతాయి. ఇక్కడి ఆర్గానిక్ ఫుడ్ అందుబాటు ధరల్లోనే లభిస్తుంది.

51.5 మీటర్ల బుద్ధుడి కాంస్య విగ్రహం థింపూలో ప్రధాన ఆకర్షణ. టాంగో, చెరి మఠాలు, దోకులా పాస్, పునాఖా ఇవన్నీ థింపూ నుంచి 50 - 80 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. పునాఖాలో బూటాన్ జానపద వైభవం కనిపిస్తుంది. ఇది ఒకప్పుడు భూటాన్ రాజధాని. ఇక్కడికి వచ్చే చాలా మంది తిరుగు ప్రయాణంలో టైగర్ నెస్ట్ సందర్శిస్తారు. థింపూ నుంచి దాదాపు 23 కిలోమీటర్ల దూరంలో ఉండే దోకులా పాస్.. సముద్రమట్టానికి 10,300 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఇక్కడ ప్రధాన ఆకర్షణ ఒకే చోట నిర్మించిన 108 స్మారక స్థూపాలు. 2003లో తిరుగుబాటు దారుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగానికి గుర్తుగా వీటిని నిర్మించారు. ఇక్కడి రాయల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన పుష్పాలు, ఫలాలు చూడవచ్చు.

కోల్‌కతా, ఢిల్లీ నుంచి పారోకు విమాన సర్వీసులు ఉన్నాయి.

భూటాన్‌కు రోడ్డు మార్గంలో కోల్‌కతా చేరుకుని, నగరంలోని సిల్దా రైల్వే స్టేషన్‌లో కాంచన్‌కన్యా ఎక్స్‌ప్రెస్‌లో హాసి మారా చేరుకోవాలి. హాసిమారా నుంచి 13 కిలోమీటర్ల దూరంలో ఇం డో - భూటాన్ సరిహద్దు ఉంటుంది. అక్కడి నుండి ట్యాక్సీలో నార్గేలామ్ గ్రామం చేరుకోవచ్చు.

అక్కడి నుంచి పారో, థింపూ నగరాలకు బస్సులు అందుబాటులో ఉంటాయి.

భూటాన్ సందర్శనకు ప్రైవేట్ టూర్ ఆపరేటర్లు మూడు రోజుల నుంచి వారం రోజుల నిడివి ఉన్న ప్యాకేజీలు (ఒక్కొక్కరికి)రూ.17,000 నుండి రూ.75,000 వరకు ఉంటాయి. వేసవి సీజన్‌లో భారతీయ రైల్వే ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తుంది.

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

కడప క్రైం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

కడప నగరం మార్కెట్‌యార్డు సమీపంలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు టుటౌన్ ఎస్సై జయరాములు తెలిపారు. ఆయన వివరాల మేరకు ఆర్‌కే నగర్‌కు చెందిన షేక్ మహబూబ్ బాషా(24) మార్కెట్ యార్డులో హమాలీగా పని చేస్తున్నారు. 5 సంవత్సరాల క్రితం కడపకు చెందిన యువతితో వివాహం జరిగింది. ఏడాది నుంచి భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి విడిగా ఉంటున్నారు. మృతుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవారు. రెండు రోజుల క్రితం మార్కెట్ యార్డు వద్దనే పడుకునే వాడు. ఆదివారం మృతి చెందడంతో మృతుడి తండ్రి షేక్ బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు.

# లోక్అదాలత్‌లో 13239 కేసులు పరిష్కారం


– కక్షిదారులకు దాదాపు రూ.22కోట్ల మేరా చెల్లింపులు

**కడప లీగల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ న్యాయస్థానాలలో జరిగిన జాతీయ లోక్ లోక్అదాలత్‌లో 13239 కేసులు పరిష్కారం కాగా కక్షిదారులకు రూ.21.90,74,509 మేరకు చెల్లింపులు జరిగినట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జిల్లాజడ్జీ శ్రీమతి గీత, న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జీ ప్రదీప్‌కుమార్‌లు తెలిపారు. శనివారం జరిగిన జాతీయ లోక్అదాలత్‌లో కేసుల పరిష్కారం కక్షిదారులకు చెల్లింపులో రాష్ట్ర వ్యాప్తంగా 8వ స్థానం లభించిందన్నారు. జాతీయ, న్యాయసేవాధికార సంస్థ, రాష్ట్ర సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్అదాలత్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ లోక్అదాలత్ జిల్లా వ్యాప్తంగా 24 బెంచ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కోర్టులో 6 బెంచీలను, ప్రొద్దుటూరు కోర్టులో 4, రాజంపేట 1, రాయచోటిలో 3, బద్వేలులో 2, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లె, మైదుకూరు, సిద్దవటం, నందలూరు, రైల్వేకోడూరు న్యాయస్థానాలలో ఒక్కో బెంచ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ లోక్అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 12342 పెనాల్టీ కేసులు 304 సివిల్ కేసులు, 593 ఫ్రీ లిటికేషన్ కేసులు పరిష్కారం కావడం జరిగిందన్నారు. కడప కోర్టులో 4270 కేసులు, ప్రొద్దుటూరులో 1232 కేసులు, రాజంపేట 519, రాయచోటి 843, బద్వేలు 2365, జమ్మలమడుగు 1531, సిద్దవటం 219 కేసులు, రైల్వేకోడూరు 265, పులివెందుల 692, నందలూరు 563, లక్కిరెడ్డిపల్లె 262, కమలాపురం 378 కేసులు ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించడం జరిగిందన్నారు. గతంలో జరిగిన జాతీయ లోక్అదాలత్‌లో జువారి సిమెంటు యాజమాన్యం వారికి, జిల్లా రిజిస్ట్రార్‌కు కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసును జువారి సిమెంటు లీగల్ కౌన్సిల్ జీఎస్ మూర్తి జిల్లా రిజిస్ట్రార్‌తో సంప్రదింపులు జరిపి పెండింగ్‌లో ఉన్న రూ.15కోట్ల మేరకు లోక్అదాలత్‌లో చెల్లింపులు చేయడం జరిగింది. ఈ లోక్అదాలత్‌లో రాష్ట్ర వ్యాప్తంగా కడప జిల్లా 5వ స్థానంలో నిలిచింది. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి సహకరించిన న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంక్ అధికారులకు, చిట్‌ఫండ్ ప్రతినిధులకు, కార్మికశాఖాధికారులకు, మున్సిపల్ శాఖకు, బీఎస్ఎన్ఎల్ అధికారులకు, ఏపీఎస్పీడీసీఎల్, రవాణాశాఖాధికారులు, ఎక్సైజ్, రైల్వే, వ్యవసాయాధికారులు ప్రతి ఒక్కరికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.గీత, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ ఎం.ప్రదీప్‌కుమార్‌లు పేరున పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు వినాయకస్వామి వార్షికోత్సవ వేడుకలు

**దువ్వూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోని కేసీ కెనాల్ సమీపంలో వెలసిన శ్రీవరసిద్ధి వినాయక స్వామి 18వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీవరసిద్ధి వినాయక స్వామి హోమం, శ్రీలక్ష్మీనరసింహ స్వామి హోమం, శ్రీషిర్డీ సాయిబాబా హోమాలు నిర్వహిస్తారని మధ్యాహ్నం మహాపూర్ణాహుతి, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలుంటాయన్నారు. వినాయకస్వామి వేడుకలతో పాటు లక్ష్మీనరసింహ, షిర్డీసాయిబాబా విగ్రహాలకు పూజలు, అభిషేకలు నిర్వహిస్తామన్నారు. భక్తుల సహకారంతో తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలుంటాయన్నారు. సాయంత్రం 5కు శ్రీ మహాగణపతి గ్రామోత్సవం వైభవంగా నిర్వహిస్తారని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

## హత్యకేసులో నిందితుల అరెస్టు




**పులివెందుల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**

లింగాల మండలంలోని అంబకపల్లె గ్రామంలో ఈనెల 8న నాగరాజు హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ నాగరాజు వెల్లడించారు. పులివెందులలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబకపల్లెకు చెందిన చింతకాయల నాగరాజుకు వివాహమై భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నార న్నారు. సమీప బంధువైన అవివాహితతో ఐదేళ్ల క్రితం నాగరాజు అక్రమ సంబంధం కలిగి ఉన్నాడన్నారు. అమ్మాయి బంధువులైన బొర్రా చెన్నకేశవులు, బొర్రా చందులు 2018లో నాగరాజు ఇంటి వద్దకు వెళ్లి మా అమ్మాయి జోలికి రావద్దని చెప్పారని, ఆ సమయంలో నాగరాజు మారణాయుధంతో చెన్నకేశవపై దాడి చేశారన్నారు. ఈ విషయమై అప్పట్లో కేసు నమోదై విచారణ జరుగుతోందని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి గత నెల 21న వాయిదా ఉండగా సాక్షిగా రావాలని చందు హైదరాబాదులో ఉంటున్న తన సోదరితో చెప్పాడు. అయితే ఆమె తాను నాగరాజును వివాహం చేసుకున్నానని, తను ప్రస్తుతం గర్భవతిని అని తెలిపింది. ఈ విషయం జీర్ణించుకోలేక బొర్రా చెన్నకేశవులు, చందు, ఇతర కుటుంబ సభ్యులు తమ పరువుకు భంగం కలిగించిన నాగరాజును ఎలాగైనా హతమార్చాలని నిర్ణయించుకున్నారని ఆయన వెల్లడించారు. 20 రోజుల పాటు నాగరాజు కదలికలపై నిఘా ఉంచి, అతని తోట వద్ద కాపు కాసి కొడవళ్లతో నరికి చంపారని తెలిపారు. గ్రామంలో తమ పరువుకు నాగరాజు భంగం కలిగించాడని, అందుకే అతనిని చంపారన్నారు. నిందితులు బొర్రా చెన్నకేశవులు, బొర్రా చందు, బొర్రా చెన్నకృష్ణ, బొర్రా చెంద్రాయుడు, బొర్రా గంగన్న, బొర్రా గోపాల్‌లను ఆదివారం అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ బాలమద్దిలేటి, లింగాల ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్ర ధనస్సును విజయవంతం చేయండి

**రాయచోటి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



మిషన్ ఇంద్రదనస్సును విజయవంతం చేద్దామని డియంఅండ్ హెచ్ఓ డాక్టర్ కొండయ్య తెలిపారు. ఆదివారం అయన ఆయన మిడియాతో మాట్లాడుతూ శిసువుల్లో, గర్భవతుల్లో 100 శాతం వ్యాది నిరోదకతను పెంచే సరికొత్త మిషన్ ఇంద్రదనస్సు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేద్దమన్నారు. ఇప్పటికే జిల్లా వ్యస్తంగా మిషన్ ఇంద్రదనస్సు పై ఆరోగ్య సిబ్బందికి వైద్యులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమము ఇవ్వడం జరిగిందన్నారు. మిషన్ ఇంద్రదనస్సు యొక్క ప్రధాన ఉద్యేశ్యము 5 సంవత్సరాల లోపు ప్రతి బిడ్డకు మరియు ప్రతి గర్భవతికి ఇప్పటి వరకు అందని లన్ని వ్యధి నిరోదక టీకాలను అందేటట్లు చేయడమేనని మరియు అంతిమంగా మీసిల్స్, రూబెల్లా వ్యాదులను 2023 సంవత్సరం అంతానికి తరిమేయాలని నిర్ధారించినట్ల తెలిపారు. ఈ కార్యక్రమమంలో సూక్ష్మ ప్రణాలిక మాదిరిగా ఇంటికి తిరిగి జిల్లాలోని 501 సచ్చివాలయం పరిదిలో ఆరోగ్య సిబ్బంది చే లబ్దిదారులను గుర్తించడం జరిగిందని తెలిపారు. అలా గుర్తించిన బిడ్డలకు గర్భిణీ స్త్రీలకు రెండవ విడతలో సెప్టంబ్ 11వ తేదీ నుండి 16 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రౌండ్‌కు 6 దినాలు నిర్ధారించిన గ్రామాలలో ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మిషన్ ఇంద్రదనస్సు కార్యక్రమమునకు సంబందించిన బ్యానర్లు, పొస్టర్లు అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు డాక్టర్ వైయస్ఆర్ గ్రామ ఆరోగ్య కేంద్రాలను సచివాలయంనకు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపడం జరిగిందన్నారు.

# వాసవీమాతను దర్శించుకున్న శ్రీసుద్ధ చైతన్యానందస్వామి



**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని ఆదివారం సాయంత్రం కనిగిరి దగ్గరలోని సిద్ధిజ్ఞాన ఆశ్రమం నిర్వాహకులు శ్రీశ్రీ సుద్ధచైతన్యానంద స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, పబ్బటి చక్రపాణి, ఉరిమి సుబ్బారావుతో పాటు పలువురు సభ్యులు సాదర స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీసుద్ధచైతన్యానంద స్వామి వారు మాట్లాడుతూ ఏదైనా ఒక వసఉ్తవు విలువ దాని విలును తెలుసుకున్న దగ్గరే దానికి అధికమైన విలువ చేకూరుతుందని కావునా నీ జీవితానికి ఎంత విలువ ఉందో ఆ విలును కూడా గుర్తించాలని తెలిపారు. కావునా శారీరకంగా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గృహస్థ ధర్మాన్ని పాటిస్తూ ఆధ్యాత్మికంగా ముందుకు సాగాలని ఉపదేశించారు.కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఉపాధ్యాయుడు శ్రీనివాసులురెడ్డి, శశిధర్‌కుమార్, లెక్చరర్ గురివిరెడ్డి, ఎల్లనూరు వెంకటరమణ, జొన్నలగడ్డ సుధాకర్, పొలిశెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

## పోలీసు నిబంధనలను పాటించాల్సిందే

సిఐ మధుసూదన్‌రెడ్డి

**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఆకస్మికంగా జరిగిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా పోలీసు యాక్టు 30 అమలులో ఉందని రైల్వేకోడూరు సిఐ టి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసు యాక్టు అమలులో ఉందని ఆయన అన్నారు. ఎవరైనా ర్యాలీలు చేసినా, ధర్నాలు చేపట్టినా కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పూర్తిస్థాయిలో పోలీసుల ఆదేశాలను పాటించకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మోహన్‌కుమార్‌గౌడ్-1, 2 వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామ్యం




**రాయచోటి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం అని సిపిఐ జిల్లా సమితి ఖండించింది. రాయచోటి లోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు నరశింహులు మాట్లాడుతూ ఒక రాష్ట్రానికి ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉన్న వ్యక్తిని అరెస్టు చేయడానికి రాష్ట్ర గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉండగా చట్టాన్ని తుంగలో తొక్కి అత్యుత్సాహంగా ఎసీబీ డిఐజి అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ ఖండిస్తున్నదని తెలిపారు. అరెస్టు అనంతరం కోర్టులో జరిగిన వాదోపవాదాలు తర్వాత సెక్షన్ 409 వర్తించదని కోర్టు తేల్చి చెప్పడంతో ఇది ఖచ్చితంగా కక్ష సాదింపు చర్యగాక మరేమిటని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యల పై దృష్టి సారించాలని అలా కాక ఇలా అక్రమ కేసులు పెట్టుకుంటూ పోతే చివరకు వారే నష్టపోతారని తెలిపారు. ఈ కార్యక్రమమంలో సుదీర్, రంగారెడ్డి, పట్టణ కార్యదర్శి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ ఘాట్ వద్ద నిరాళులు అర్పించిన కడప టిడిపి ఇన్‌చార్జ్ మాధవిరెడ్డి



**లక్కిరెడ్డిపల్లె,సప్టంబర్10,ప్రభాత వార్త:**

స్వర్గీయ మాజీ మంత్రి ఆర్. రాజగోపాల్‌రెడ్డి ఘాట్ వద్ద ఆదివారం కడప టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.మాధవి రెడ్డి, పొలిట్ బ్యూరో సబ్యుడు శ్రీనువాసులు రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్ఆర్ స్వగృహాకి చేరుకొని రమేష్ కుమార్ రెడ్డి బావ ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఆర్ కుటుంబానాకి కోడలి అయినందుకు గర్వపడుతున్నానని ఈ కుటుంబం తరపున రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నానన్నారు.

## పోరుమామిళ్ళ-1లతో సచివాలయం ప్రారంభం



**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**

పోరుమామిళ్ళ-1 సచివాలయాన్ని డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ, ప్రభుత్వ సలహాదారు పి. నాగార్జునరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత వ్యవస్థ ద్వారా ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండే విధంగా 14 రకాల సేవలను సచివాలయ వ్యవస్థలోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదే విధంగా 1,40,000 మంది యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పరోక్షంగా రెండు లక్షల 50 వేల మందికి పైగా గ్రామ వాలంటీర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపిలు సి. బాష, సి. రాజశేఖర్, అల్లా, ఎంపిటిసిలు, పోరుమామిళ్ళ వార్డు మెంబర్లుత, వైఎస్సార్ సిపి నాయకులు, ప్రజలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## జి-20 అవగాహనపై ఎన్‌సిసి విద్యార్థులచే వీధి నాటక ప్రదర్శన




**చిట్వేలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**

30న ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాజకుమార్ తాప ఆదేశాల మేరకు చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో జి20 సమ్మిట్‌పై అవ గాహన, నుకడ్ నాటక్ వీధి నాటక ప్రదర్శన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ గత 2 రోజులుగా పిల్లలకు జి20 దేశాలు ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని నివారించి, ప్రపంచ ఆర్థిక స్థిరత్వం సాధించడంతో పాటు, వాతావరణ మార్పులను తగ్గించడం, సుస్థిరాభివృద్ధి, డిజిటలీకరణ తదితర అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి, వాటి కృషికి ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకున్నప్పుడే ఈ సమావేశాల లక్ష్యాలను సాధించినట్లు అవుతుందన్నారు. ఈ జి20 వీధి నాటక ప్రదర్శనను ఎన్‌సిసి విద్యార్థులు చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వేమన కళావేదిక ద్వారా మొదటి ప్రదర్శన చేసి, తరువాత పాఠశాల గేటు ముందు వీధిలో ప్రదర్శించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎబిఎన్ ప్రసాద్ జి20పై వీధి నాటక ప్రదర్శన చేసిన ఎన్‌సిసి విద్యార్థులను అభినందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గరాజు, ఎన్‌సిసి సీనియర్, జూనియర్ విద్యార్థులు, పాఠశాల పిల్లలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాజంపేటలో వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపి తలారి రంగయ్య



**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణం పాతబస్టాండులో స్థానిక వాల్మీకి సంఘం ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని అనంతపురం ఎంపి తలారి రంగయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డిలు పాల్గొన్నారు. విశ్రాంత డిప్యూటి కలెక్టర్ నల్లబోతుల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవకాశం తనకు ఇవ్వలేదన్న బాధను వ్యక్తం చేశారు. మూడేళ్ల క్రితమే వాల్మీకి సోదరులు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. అయితే అనుకోని పరిస్థితుల్లో విగ్రహాన్ని వాల్మీకి సోదరులు ఏర్పాటు చేసినా తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి సోదరులు ఎంపి తలారి రంగయ్యను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ అమర్‌నాధ్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు.

## పంతగాని, సునీల్‌లు గృహనిర్బంధం



**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ నేపథ్యంలో నిరసన తెలిపేందుకు రైల్వేకోడూరు పట్టణంలో వచ్చిన పంతగాని నరసింహప్రసాద్ పూర్తిస్థాయిలో నిరసన తెలిపేందుకు ప్రయత్నాలు చేయగా ఎట్టకేలకు కొంతమంది పోలీసులు గృహనిర్బంధం చేయడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. దాదాపు 30 మందికి పైగా యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని గృహనిర్బంధం చేయడం బాధాకరమైన విషయమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, బృందం గృహనిర్బంధంలో ఉండడం విశేషం. ఎట్టకేలకు పోలీసులు పంతగాని నివాసాన్ని కట్టుదిట్టంగా పోలీసు వలయంలో ఉంచారు.

## నేటి నుంచి 144 షెక్షన్

అర్బన్ సీఐ యుగంధర్

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేటి నుంచి బద్వేలు పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అర్బన్ సీఐ యుగంధర్, ఎస్సీ వెంకటరమణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో సోమవారం 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు ఎక్కడా కూడా గుంపులు గుంపులు ఉండడం కానీ, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టకూడదన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. బద్వేలు ప్రాంత ప్రజలు, వ్యాపారులు 144 సెక్షన్‌ను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని వారు తెలిపారు.

## నల్లగంగమ్మ ఆలయంలో పోటెత్తిన జనం



**సంబేపల్లె,, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**

సంబేపల్లె దేవరాయి నల్లగంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులతో పోటెత్తారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు నల్లమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి ఆదివారం అమ్మవారి ఆలయంలో జనాలతో పోటెత్తడం విశేషం. ఆలయ ఈఓ కొండారెడ్డి, ఆలయ చైర్మెన్ మురలీ స్వామి భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# గ్రూప్-2 పోస్టుల సంఖ్య పెంచాలి

– డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని




**బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**

రాష్ట ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 2 పోస్టుల 500 సంఖ్య నిరుద్యోగులకు ఏమాత్రం సరిపోవని పోస్టుల సంఖ్య పెంచాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం బద్వేల్ పట్టణంలోని స్థానిక సుందరయ్య భవన్ నందు డివైఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాను చేస్తున్న పాదయాత్రలో ఊరు రా తిరుగుతూ నిరుద్యోగ యువతీ యువకులకు తాను అధికారంలోకి వస్తే ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాము రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు కానీ గడిచిన నాలుగు సంవత్సరాలు అవుతున్న ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేదన్నారు మొన్న క్యాబినెట్లో గ్రూప్ 2 పోస్టులు వెయ్యి భర్తీ చేస్తామని ప్రకటించి తీరా 500 మాత్రమే వదిలి నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేశారన్నారు ఈ పోస్టులు ఏమాత్రం సరిపోవు అన్నారు. రాష్ట్రంలో 1, లక్ష 80 వేల పోస్టులు ఖాళీలు ఉన్నాయని వాటి భర్తీ చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పునరాలోచించి గ్రూప్ 2 పోస్టుల సంఖ్య పెంచాలని కాళీ పోస్టులు భర్తీకి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ యువజన సంఘం కోరుతున్నామని అన్నారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి గంగనపల్లి నాగార్జున , మహిళా కో కన్వీనర్ పి నాగేశ్వరి , పట్టణ ఉపాధ్యక్షులు యు గురయ్యా, సహాయ కార్యదర్శి యు ఆంజనేయులు, పట్టణ ట్రెజరర్ పి సురేంద్ర, సిఐటియు నాయకులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో చిన్నారుల ఆట పాట

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



శిల్పారామంలో చిన్నారులు సాంస్కృతిక నృత్యాలతో వీక్షకులను అలరించారు. ఆదివారం కడప శిల్పకళావేదికపైన కడప గాంధీ నగర్ హైస్కూలుకు చెందిన విద్యార్థులు ఆట పాటలతో ప్రేక్షకులను మెప్పించారు. శిల్పారామం రాష్ట్ర పరిపాలనాధికారి మునిరాజు, సాంస్కృతిక నృత్య కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా పోటా పోటీగా టిడిపి నేతల నిరాహార దీక్షలు



**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ నాయకులు రాజంపేటలో ఆదివారం నిరాహార దీక్షలు చేపట్టారు. ఎక్కడివారిని అక్కడే పోలీసులు గృహనిర్బంధం చేయడంతో వారి కార్యాలయం వద్దే అనుచరులతో కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజును తెల్లవారుజామునే పోలీసులు గృహనిర్బంధం చేశారు. దీంతో ఆయన అక్కడే నిరాహారదీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మోకాళ్లపై నిరాహార దీక్ష చేపట్టి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, తెలుగు మహిళ జిల్లా మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి, వీరబల్లె మండల కమిటి అధ్యక్షుడు భానుమూర్తిరాజు, బండారు బాలయ్య, తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు సతీష్‌కుమార్‌రాజు, హరినాధ్‌రెడ్డి, తెలుగు మహిళ పార్లమెంట్ నియోజకవర్గ నాయకురాలు వాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు తన కార్యాలయంలో నిరాహార దీక్ష చేపట్టారు. నోటికి నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కక్ష్యపూరిత ఫ్యాక్షన్ రాజకీయాలను చేస్తూ రాష్ట్రంలో అరాచకాలను సృష్టిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు త్వరలోనే ప్రజలు గుణపాఠం చెబుతారని చెంగల్‌రాయుడు అన్నారు. ఈ శిబిరంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి మణి, లీగల్‌సెల్ నేత టి.లక్ష్మీనారాయణ, టెక్స్‌మో మల్లికార్జుననాయుడు, అజయ్, సంజీవరావు తదితర నేతలు పాల్గొన్నారు. అలాగే ఇటీవలే తెలుగుదేశంపార్టీలో చేరిన మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డి చిన్నిల్లుగారిపల్లెలోని తన నివాసంలోనే చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా నిరాహార దీక్ష చేపట్టారు.కార్యక్రమంలో నాగా సుధాకర్‌రెడ్డి, మాజీ పార్టీ మండల కమిటి అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో నాయకత్వ లక్షణాలు

వైస్ యంపిపి యదుభూషన్ రెడ్డి

**గాలివీడు,సప్టంబర్10,ప్రభాత వార్త:**



క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని వైస్ యంపిపి మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి లన్నారు. ఆదివారం మండలంలోని గోరాన్ చెరువు గ్రామం వడిశలవంక పల్లె గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు వల్ల మానశిక, శారీరక ప్రశాంతత దొరుకుతుందని, క్రీడలు ఆడడం వల్ల నాయకత్వ లక్షణాలు అలవాటు అవుతాయని తెలిపారు. కావునా ప్రతి విద్యార్థి ఖచ్చితంగా ఎదో ఒక ఆట ఆడాలన్నారు. ఈ కార్యక్రమమంలో మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

